క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని శంషీగూడ పరిధిలోని సాయిచరణ్ కాలనీలో నీరడి భాస్కర్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ స్థానిక నేతల ద్వారా సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు డివిజి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పోశెట్టి గౌడ్, వాసుదేవరావు, లక్ష్మమ్మ, బాబు, శ్రీను, కురుమూర్తి తదితరులున్నారు.

చిన్నారులను క్రీడల్లో ప్రోత్సహించాలి

కేపీహెచ్‌బీకాలనీ: చిన్నారులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. 9వ ఫేజ్‌లోని జీహెచ్‌యంసీ షటిల్ కోర్టులో సోమవారం బాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వంలో కేపీహెచ్‌బీ డివిజన్‌లో అనేక పార్కులు, ఓపెన్‌జిమ్‌లు, ఇండోర్ షటిల్ కోర్టుల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రజలందరు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి చెందిన ఎందరో క్రీడాకారులు సత్తా చాటుతున్నారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువులతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వారికి గుర్తింపు వచ్చేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా 8 వేలు, 5 వేలు, 3 వేలు అందజేశారు. కార్యక్రమంలో కోచ్‌లు వెంకటరాజు, సిహెచ్ వినోద్,జి. చందు, టి. స్వామి, మన్మోహన్, ప్రసాద్ గురుస్వామి, హనుమంత్‌రావు, శ్రీనివాస్‌రావు, దాశరథీ, రాంగోపాల్, ఆలపాటి సాయి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న పన్నాల హరీష్ రెడ్డి, వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి: రంజాన్ మాసం సందర్భంగా ఫతేనగర్ డివిజన్ ప్రబాకర్‌రెడ్డినగర్ మసీదులో బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు సౌజన్యంతో మైనార్టీ నాయకులు అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో సోమవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌చంద్రారెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ రంజాన్ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకరరావు, అసెంబ్లీ కోఆర్డినేటర్ రవికుమార్ గౌడ్, మూసాపేటడివిజన్ కార్పొరేటర్ మహేందర్, నాయకులు రామ్‌మోహన్, అనంత నాగరాజు, మనోహర్, వినోద్‌గౌడ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ కానుకల పంపిణీ



మోతీనగర్: రంజాన్ సందర్భంగా అల్లాపూర్ డివిజన్ పరిధిలో సోమవారం ఫ్రెండ్స్‌కాలనీ, న్యూ అల్లాపూర్, పద్మావతినగర్, రామారావునగర్, సెంట్రల్ అల్లాపూర్ ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ సబిహా బేగం ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తొమ్మిదేళ్లుగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాగుల సత్యం, నూర్, సంజీవ్, మహమూద్, నజీర్, కృష్ణంరాజు, సీనియర్ లీడర్‌ఇస్మాయిల్, తాజ్‌బి, పర్వీన్, క్షమా, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

భాగ్యనగర్‌కాలనీ: బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఐడిపి బొల్లారం ప్రాంతానికి చెందిన ఎస్.కె. ప్రకాష్ (45) సెంట్రింగ్ పనిచేస్తున్నాడు. ఈ నెల 15న రాత్రి కూకట్‌పల్లిలో పని ఉందని చెప్పి తన స్నేహితుడి బైక్ తీసుకుని కూకట్‌పల్లికి వస్తుండగా ప్రశాంత్‌నగర్‌లో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ప్రకాష్‌ను స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎప్పటికప్పుడు.. ఎక్కడికక్కడే..

జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని డివిజన్లలో వంద రోజుల్లో సమస్యలను సమూలంగా పరిష్కరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కాలనీ కాంటాక్ట్' కార్యక్రమానికి కూకట్‌పల్లి నియోజకవర్గంలో విశేష స్పందన లభిస్తోంది. నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా కాలనీలు, బస్తీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడు.. అక్కడికక్కడే చర్యలు తీసుకుంటున్నారు.

కూకట్‌పల్లి జోన్ బృందం:

- ప్రతిష్టాత్మకంగా 'కాలనీ కాంటాక్ట్' ఏర్పాటు
- వివిధ శాఖల అధికారులు, నాయకులు హాజరు
- కాలనీలు, బస్తీల్లో ప్రత్యేక సమావేశాలు
- ఎక్కడిక్కడే సమస్యల పరిష్కారానికి చర్యలు
- ప్రజల నుంచి విశేష స్పందన



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

సమస్యల పరిష్కారమే ధ్యేయం

సమస్యల పరిష్కారమే ధ్యేయమని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం బాలానగర్ డివిజన్‌లో కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో ఇప్పటికే 90 శాతం పనులు అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ వ్యర్థాలను తీసి అక్కడే వదిలివేస్తున్నారని, మంచినీటి ప్రెషర్ తక్కువగా వస్తోందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నోడల్ అధికారి మొహమ్మద్ రసీద్, అశ్విని, పోలీస్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐలు రమేష్, మఖ్బూల్ పాషా, ఎలక్ట్రికల్ లైన్ ఇన్‌స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకే సమావేశాలు..



ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో..

ఆల్విన్‌కాలనీ: సమస్యలు తెలుసుకునేందుకే అన్ని కాలనీలు, బస్తీల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని జన్మభూమి కాలనీలో ఏర్పాటు చేసిన కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్‌నగర్, జన్మభూమి కాలనీ, సుభాష్ చంద్రబోస్‌నగర్, మహావీర్‌నగర్ ప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అధికారులు మీ వద్దకు వచ్చారని కాలనీలో ఎటువంటి సమస్య ఉన్నా వారి దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పరిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌యంసీ అధికారులు, జలమండలి మేనేజర్ ఝాన్సీ, ఏఈ శ్రావణి, ఎంటమాలజీ ఏఈ ఉషారాణి, టీపీఎస్ సోమేశ్, ఎస్‌ఆర్‌సి సత్యనారాయణ, డాక్టర్ సౌమ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఫతేనగర్ డివిజన్‌లో..

సమస్యలను నేరుగా తెలియజేసేందుకు అవకాశం

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్, ప్రభాకర్‌రెడ్డి నగర్, జింకలవాడకాలనీల్లో కాలనీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఎవరికి ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి కాలనీ, బస్తీలో కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వివేకానందనగర్ డివిజన్‌లో....



వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ రోజాదేవి ఆధ్వర్యంలో కాలనీ కాంటాక్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు పలు సమస్యలపై లిఖిత పూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రోజాదేవి మాట్లాడుతూ వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని, ఏ శాఖ సమస్యలను ఆయా శాఖకు అప్పగించి ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎంఓహెచ్ మమత, జీహెచ్‌యంసీ సిబ్బంది ఏఈ ఆశ, వినయ్‌కాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో ...



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున హోమ్స్, విజేత గ్రీన్ హోమ్స్, శుభోదయ కాలనీలలో జరిగిన కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా జీహెచ్‌యంసీ, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులను స్వయంగా కలిసి సమస్యలు తెలుసుకోవడమే కార్యక్రమ ఉద్దేశమన్నారు. అన్ని కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మహేందర్‌రెడ్డి, ఏఈలు రాజీవ్, ప్రశాంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల తక్షణ పరిష్కారానికే..



ఓల్డ్ బోయిన్‌పల్లి: కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రజలతో ముఖాముఖీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. సోమవారం శ్రీసాయి ఎన్‌క్లేవ్, బడేగూడ, హరిజన బస్తీ, మాల బస్తీ ప్రాంతాల ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులకు అందజేశారు. శ్రీసాయి ఎన్‌క్లేవ్‌లో అంతర్గత రహదారుల ఏర్పాటు, యుజిడి పైపులైన్, లోఓల్టేజీ, ఐమాక్స్ లైట్స్, వాటర్ సప్‌ల్కై స్పీడ్ బ్రేకర్లు, మ్యాన్‌హోల్ మరమ్మతులు తదితర సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ త్వరలోనే సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ బాలక్రిష్ణ, ఏఈ అరవింద్, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, విద్యుత్ లైన్‌మెన్, సీఓ మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని వినతి

రాయదుర్గం: ఖాజాగూడలోని కుమ్మరి సంఘం శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ జాయింట్ కమిషనర్ మల్లారెడ్డికి గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, స్థానికులు వినతి పత్రం సమర్పించారు. జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి కార్యాలయంలో ఆయన జాయింట్ కమిషనర్‌ను కలిసి వివరించారు. శ్మశానవాటికకు ప్రహరి, నూతన బోర్, తదితర సౌకర్యాలు కల్పించాలని కోరారు. దీంతో ఆయన అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఖాజాగూడ కుమ్మరి సంఘం సభ్యులు శ్రీనివాస్, భారతిభాయ్, భారతమ్మ, విఠల్, భిక్షపతి, ప్రవీణ్, లక్ష్మమ్మ, పెంటమ్మ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు ఐక్యతకు నిదర్శనం



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

మోతీనగర్: పవిత్ర రంజాన్‌మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందులు హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్ అన్నారు. సోమవారం అల్లాపూర్ డివిజన్ సఫ్దార్‌నగర్ చౌరస్తాలో టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, నాయకులు సత్యం శ్రీరంగం, గోపిశెట్టి రాఘవేందర్, షఫియుద్దీన్, సుధాకర్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ఉచిత బీమా

కూకట్‌పల్లి: మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో హమాలీ కార్మికులకు ఉచిత బీమా, ఐఎన్‌టీయూసీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. హమాలీ కార్మికులందరు ఐఎన్‌టీయూసీ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. అదే విధంగా ప్రతి సభ్యుడికి, హమాలీ కార్మికుడికి హెల్త్‌కార్డు, ఉచిత బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు ఐలయ్య గౌడ్, అమర్ బాబు, మహేష్, చున్నూ పాషా, తూము వేణు, మొహమ్మద్ మొయిజ్, క్రిష్ణారాజ్‌పుత్, ఎల్లేష్ యాదవ్, శేఖర్ గౌడ్, ప్రకాష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సత్యం శ్రీరంగం

ఇన్నోవా ఢీకొని ద్విచక్రవాహనదారుడి దుర్మరణం



నాగ ప్రశాంత్ (ఫైల్)

భాగ్యనగర్‌కాలనీ: ఇన్నోవా ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు వ్యక్తి మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. జగద్గిరిగుట్టకు చెందిన నాగ ప్రశాంత్ (36)ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం సాయంత్రం బైక్‌పై ఇంటికి వెళుతుండగా కూకట్‌పల్లి జెన్‌సిస్ పాఠశాల సమీపంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఇన్నోవా ఢీకొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి బావమరిది జీవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇన్నోవా డ్రైవర్‌ను పరీక్షించగా అతను మద్యం సేవించినట్లు గుర్తించారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, దాత్రీ గౌడ్ తదితరులు

హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా రోడ్డులో బీఆర్ఎస్ నాయకులు దాత్రీ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దాత్రీ గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేష్ యాదవ్, శేఖర్ గౌడ్, మల్లేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సేఫ్టీ క్లబ్‌పై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ దశరథ్

హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం మియాపూర్ ఎస్ఐ దశరథ్ విద్యార్థులకు సేఫ్టీ క్లబ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైబర్‌సేఫ్టీ, శారీరక భద్రత, యాంటీ డ్రగ్ దుర్వినియోగం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్‌లలో అనుమానిత సైట్‌లను క్లిక్ చేయకూడదన్నారు. మాదకద్రవ్యాలు ఎక్కడైనా అమ్ముతున్నట్లు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కేపీహెచ్‌బీకాలనీ: గుట్టు చప్పుడు కాకుండా ఓ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లో మూడు ముక్కలాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ఆదివారం రాత్రి దాడిచేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.48 వేల నగదు, 9 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కేపీహెచ్‌బీ కాలనీ ఇండీస్ వన్ సిటీ ఫ్లాట్ నెంబర్ 808లో ఉంటున్న నెలకోటి దినేష్ కుమార్ ఆదివారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి పేకాట ఆడుతున్నారు. దీనిపై సమాచారం అందడంతో కేపీహెచ్‌బీ పోలీసులు దినేష్‌కుమార్ నివాసంపై దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 9 సెల్ ఫోన్లు, 48 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు

కూకట్‌పల్లి: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. సోమవారం కేబీకే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ముష్కిపేట్ బస్తీలో 9వ రోజు మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి, స్థానిక బీజేపీ నాయకుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన రాజేశ్వర్‌రావు సదుపాయాలు, వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయనను మహిళా మోర్చా అధ్యక్షురాలు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకరరావు, వినోద్, డాకయ్య, నరేందర్‌రెడ్డి, వినోద్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు పిట్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాము, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి: బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్న వ్యక్తికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును సోమవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు అందజేశారు. వివరాల్లోకి వెళితే.. భరత్‌నగర్ కాలనీకి చెందిన బోయిన రాజయ్య బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నాడు. అతడికి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని వైద్యులు సూచించడంతో బీఆర్‌యస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరావును కలిసి ఆర్థిక సహాయం చేయాలని కోరారు. దీంతో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. సోమవారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.2 లక్షల చెక్కును పార్టీ కార్యాలయంలో సోమవారం రాజయ్య కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య కుమారుడు రాజశేఖర్ ముఖ్యమంత్రి కేసీఆర్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

జేఎన్‌టీయూహెచ్‌లో నైట్రో కార్ త్రీడీ ప్రింటింగ్ వర్క్‌షాప్



వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న డా.బలరాం నాయక్, డా. పి. ప్రసన్న, శరత్ చంద్ర

కేపీహెచ్‌బీకాలనీ: సాంకేతికోత్సవాల సన్నాహక కార్యక్రమంలో భాగంగా సోమవారం జేఎన్‌టీయూహెచ్ మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో నైట్రో కార్ బిల్ట్ మెకట్రానిక్స్ త్రీడీ ప్రింటింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించారు. జేఎన్‌టీయూతో పాటు వివిధ కళాశాలలకు చెందిన 250 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.వి.ఎస్. రాజు మాట్లాడుతూ సాంకేతికతను సద్వినియోగం చేసుకుని సరికొత్త ఆవిష్కరణలకు నాంది పలకాలని సూచించారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ డా. బలరాం నాయక్, డా. పి. ప్రసన్న, శరత్ చంద్ర, నితిన్, అజయ్, ప్రణతి, సృజన, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేదు

ఓల్డ్ బోయిన్‌పల్లి: బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైందని బీజేపీ నేతలు అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాశ్, మేడ్చల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడధ్యేసుగుల తిరుపతి, ఆరోపించారు. సోమవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ హస్మత్‌పేట బోయిన్ చెరువును పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ చెరువులు అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తాము విలేకరులతో మాట్లాడుతున్న సమయంలోనే చెరువును పూడ్చివేస్తుండటం దారుణమన్నారు. డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రజలకు ఉపయోగపడేలా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉందన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు